విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

సైకిళ్లు, కుట్టుమిషన్ల పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ జడ్పీ బాయ్స్ హైస్కూల్లో సోమవారం యుటిలిటీ పవర్ టెక్ లిమిటెడ్ (యుపిఎల్) సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రూ.4 లక్షల విలువ చేసే సైకిళ్ళు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని 9వ తరగతికి చెందిన విద్యార్థినీలకు 20 సైకిళ్లు, 16 మంది డ్వాక్రా మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి చుక్క రాము నాయుడు, యుపిఎల్ ఆర్ఎం అరుణ్ ప్రమాణిక్, ఫైనాన్స్ హెడ్ ఆనంత్ షా, హెచ్ఆర్ అనిల్ కుమార్ సాహు, సి అండ్ ఎం బిశ్వాస్, స్థానిక నాయకులు పైల జూనియర్ అప్పలనాయుడు, బండారు రామారావు, పాతల అప్పల నాయుడు, గండి ఈశ్వరరావు, సిరిపురపు రాజేష్, సిరిపురపు అయ్య బాబు, పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాద్రి కొండపైకి మరో రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ నగరంలో ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న పెందుర్తి వెంకటాద్రి కొండపైకి మరో రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ సోమవారం శంకుస్థాపన చేశారు. వేంకటేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అదీప్ కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. ఆలయ ప్రధానార్చకులు మోర్తా రామానుజాచార్యులు చొరవతో కొండపై నుండి దిగువకు మరో రోడ్డు ఏర్పాటు కోసం పలువురు దాతలు ముందుకు వచ్చారు. దీంతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో 95, 96 వార్డుల కార్పొరేటర్లు ముమ్మన దేముడు, పీలా శ్రీనివాసరావు, వైసిపి వార్డు అధ్యక్షులు దాడి ఉమామహేశ్వరరావు, మెంట్ మహేష్, వైసిపి సీనియర్ నాయకులు దాడి రమణ చిట్టి, శిరికి దేముడు, లెక్కల రమేష్, గంటల లీలావతి, టీడీపీ నాయుకులు వేగు పరమేశ్వరరావు, ఆలయ ధర్మకర్త రాజు, ఈవో నీలిమ తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో మరమ్మతులకు మేయర్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో ప్రతిష్టాత్మక జీ-20 సదస్సులున్న నేపథ్యంలో నగర సుందరీకరణపై అధికారులు దృష్టి సారించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె బీచ్ రోడ్‌లోని వరుణ్ బీచ్ పార్క్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రోడ్లపై జీవీఎంసీ దృష్టి సారించాలన్నారు. తక్షణమే ఆయా ప్రాంతాల్లో మరమ్మతుల తోపాటు పెయింటింగు సుందరీకరణ పనులు చేయించాలని అన్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ రవికృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణరావు, కార్యనిర్వాహక ఇంజనీరు బివి రమణ, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ తేజ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న ఖజానాకు రూ.22.66 లక్షలు

విశాలాంధ్ర - గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఖజానాకు రూ.22,66,900/- ఆదాయం లభించింది. సన్నిధి ఫలాలు రూ.2,80 లక్షలు, తొలిపావంచ కొబ్బరి ముక్కలు తీసుకొని పోవుటకు రూ. 1,83 లక్షలు, భైరవవాక వద్ద పూజా సామాగ్రి అమ్ముకొనుతకు రూ. 3.50 లక్షలు, కొబ్బరికాయలు, పూజ సామగ్రి అమ్ముకొనుటకు రూ.5,26 లక్షలు, సెల్ ఫోన్లు భద్ర పరచుటకు రూ. 4,53 లక్షలు, సామానులు భద్రపరచుకోనుటకు (క్లాక్ రూం) రూ. 2,69 లక్షలు, ఐస్ క్రీం కొండపైన క్రింద అమ్ముకోనుటకు రూ. 1,37లక్షలు, గురువారం సంత రూ. 11,100, గోపాలపట్నం బుధవారం సంత ఆశీలు రూ.10,40, బుధవారం సంత మినహా ఆశిలు వసూలు చేసుకొనుటకు రూ.10,400, పుష్కరిణి వద్ద పూజా సామాగ్రి అమ్ముకొనుటకు 37,000 లభించినట్లు దేవాదాయ శాఖ గ్రేడ్ 1 ఇఓ ప్రసన్న లక్ష్మి, ఏఈఓ జె.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ అప్పలనాయుడు తెలిపారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో చేనేత కార్మికుల సమస్యలు పరిస్కరిస్తామని రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి అన్నారు. సోమవారం శ్రీ భద్రావతి చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేతాజీ సుభాష్ చంద్రబోష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కోన బుజ్జి, జెడ్‌పిటిసి లాలం రాంబాబు, వైసిపి మండల అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, జిల్లా చేనేత సంఘం అధ్యక్షులు పప్పు రాజారావు, సొసైటీ అధ్యక్షులు మాడెం నూకరత్నం సూరి అప్పారావు, కొప్పల రామ్ కుమార్, తేలు ఈశ్వరరావు, కులపాక అప్పారావు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఈనెల 27 నుంచి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాద యాత్రను విజయవంతం చేయాలని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. నారా లోకేష్‌కి 40వ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర జయప్రదం చేయడానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దోమ్మేటి పెరుమాళ్, ఇతర నాయకులు శ్రీముసిరి శ్రీనివాసరావు, నామాల పెంటయ్య, పెద్దాడ సోము నాయుడు, మొల్లి పెంటి రాజు, గోక్యాడ ముత్యాలు, మొల్లి రమణబాబు, బస అప్పల రెడ్డి, నంబరు పైడయ్య, టేకేటి పెంటయ్య, టేకేటి అప్పారావు, రాము నాయుడు, సోము నాయుడు, రమణ రెడ్డి, రాజు, అప్పారావు, వెంకట రావు, ఈశ్వర రావు, తాతారావు రాజు తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన మత్స్యకారుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - సీలేరు: ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతమైన చిత్రకొండ పరిధి కుదుములమ్మ గ్రామానికి చెందిన పాంగి మంగళ అనే గిరిజన మత్స్యకారుడు ఆదివారం భార్యతో కలిసి చేపలు పట్టుకునేందుకు బలమెల జలాశయంలోక వెళ్లాడు. అయితే ప్రమాదవశాత్తు మంగళ నాటు పడవ నుంచి చేపలు పడుతూ జలాశయం వద్ద గల్లంతయ్యాడు. మంగళ గల్లంతైన విషయాన్ని స్థానిక తహశీల్దార్‌కు తోటి మత్స్యకారులు మృతుడు భార్య తెలియజేశారు. తహశీల్దార్ ఇచ్చిన సమాచారం మేరకు ఒడిశా అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో సోమవారం ఉదయం మృతదేహం లభ్యమైంది.

జాతీయ స్థాయి పోటీలకు ధనలక్ష్మి

విశాలాంధ్ర - అరకులోయ: ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రాస్ కంట్రీ 10 కిలోమీటర్ల పరుగు పోటీలో తృతీయ స్థానాన్ని సాధించి జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థిని కిల్లో ధనలక్ష్మిని అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ అభినందించారు. ఈనెల 20వ తేదీన విశాఖలో జరిగిన ఈ పోటీల్లో 10 కిలోమీటర్ల విభాగంలో మహిళ కేటగిరీలో తృతీయ స్థానాన్ని సాధించి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు అర్హతను ధనలక్ష్మి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.అప్పారావు, కళాశాల అధ్యాపకులు సూరిబాబు, అంబేట్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం 40వ వార్డు ఏకేసీ కాలనీలో ఉంటున్న జెర్రిపోతుల అప్పల నాయుడు (అప్పలశెట్టి) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు వైయ స్సార్ బీమా సొమ్మును కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రాజాబాబు, వైసీపీ నాయకులు వరపల మహేష్, అన్నేపు సూర్యనారాయణ, శరగడం హరీష్, సాడి కామేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినికి ద్వితీయ స్థానం

విశాలాంధ్ర - పద్మనాభం: విజయవాడ ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ స్టేడియంలో శావ్ ఆధ్వర్యంలో అండర్-21 శావ్ లీగ్ షూటింగ్ బాల్ పోటీలు రాష్ట్రస్థాయిలో నిర్వహించారు. ఈ పోటీలో పద్మనాభం కేజీబీవీ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కే కుసుమాదేవికు ద్వితీయ స్థానం లభించిందని పాఠశాల ప్రిన్సిపాల్ కె.గ్రేస్ లిల్లీ తెలిపారు. ఈ సందర్భంగా పీఈటీ బండారు దేవి, విద్యార్థినిని ఆమె అభినందించారు. రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం చైర్మన్ రంబా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జోసెఫ్, ఉమ్మడి కృష్ణా జిల్లా సంఘం కార్యదర్శి కిషోర్ బాబులు ప్రశంసా పత్రాలు అందించారని తెలిపారు.

సెల్ టవర్‌ను తొలగించాలి

విశాలాంధ్ర - గాజువాక సిటీ: ప్రజల ఆరోగ్యానికి హానీ కలిగించే సెల్ టవర్‌ను తొలగించాలని గాజువాక 65వ వార్డు సంజీవిగిరి కాలనీ ప్రజలు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ ప్రాంతంలో రామాలయానికి సమీపంలో కర్రి వెంకట అప్పారావు నివాసంపై సెల్ టవర్‌ను ఏర్పాటు చేశారని దీని రేడియేషన్ వలన స్థానికులకు ప్రాణహాని వుందని వెంటనే తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.అచ్యుతరావు, దేవి రవణమ్మ, స్వర్ణ, భూలక్ష్మి, పార్వతీమ్మ పాల్గొన్నారు.

రేవుపోలవరంలో షూటింగ్ సందడి

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో సముద్ర తీర ప్రాంతం రేవు పోలవరం, కొత్త రేవుపోల వరం గ్రామంలో సినీ షూటింగ్ సందడి నెలకొంది. కల్ట్ కాన్సెప్ట్స్ ప్రొడక్షన్స్ లో దక్షిణ సినిమా చిత్రీకరణ జరుగుతుంది. దర్శకుడు తులసీరామ్ ఆధ్వర్యంలో పలు సన్నివేశాలను తీయడం జరిగింది. నిర్మాతగా అశోక్ షిండే, సినిమా టోగ్రఫీగా రామకృష్ణ, సంగీత దర్శకుడుగా బాలాజీలు వ్యవహరిస్తున్నారు. హీరో హీరో యిన్ సాయి దన్సిక్(కబాలి ఫేం), సహాయ నటి నటు లుగా రిషన్ బసు, అంకిత, నవీన్, స్నేహ సింగ్, ఫణి నటిస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పొడిగింపు హర్షణీయం

విశాలాంధ్ర - దేవరాపల్లి: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఈ ఏడాది జనవరి 23తో ముగియనుండగా రాష్ట్ర ప్రభుత్వం మరో పదేళ్లు పొడిగించడం హర్షనీయమని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు అన్నారు. 2013 సంవత్సరంలో సబ్ ప్లాన్ చట్టం చేయగా సోమవారం నాటితో చట్టం కాలపరిమితి ముగిసిందన్నారు. ఈ నేపథ్యంలో మరో పదేళ్లు పొడిగిస్తూ జగన్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చిందన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే రమణమూర్తి రాజు

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణం త్రిమూర్తుల స్వామి గుడి దగ్గర గల చెరువు వద్ద వాకింగ్ ట్రాక్ నిర్మాణ అభివృద్ధి పనులలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్న బాబు) మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ తేజ, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, డిఈ వీరయ్య, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, కౌన్సిలర్లు, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, వైసీపీ నాయకులు డాక్టర్ పిల్లా త్రినాథ్, గంధం శివ పాల్గొన్నారు.

పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ విరమించుకోవాలి

విశాలాంధ్ర - విశాఖ: సాలిగ్రామపురం సమీపంలోని విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఆసుపత్రి నిర్వహణ, దానికి అనుకుని ఉన్న మరో నాలుగు ఎకరాల స్థలాన్ని పి పి పి పద్ధతిలో ప్రైవేటుపరం చేయాలని పోర్టు ట్రస్ట్ యాజమాన్యం నిర్ణయించడం సమంజసం కాదని విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి బిసిహెచ్ మసేన్ అన్నారు. కార్మికుల, ఉద్యోగుల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయం చేయడాన్ని, విశాఖ పోర్ట్ స్థలాన్ని ప్రైవేటు పరం చేయాలన్న నిర్ణయాన్ని సోమవారం ఖండించారు. ఇతర రాష్ట్రాల్లో ఇలాగే ప్రైవేటుపరం చేయాలని చూస్తే కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్న అంశాన్ని గుర్తు చేశారు.

ప్రజల భాగస్వామ్యంతోనే ఉక్కు పరిరక్షణ: స్టాలిన్

విశాలాంధ్ర - గాజువాక: ఉక్కు పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సీపీఐ అభిప్రాయపడింది. సీపీఐ చిన గంట్యాడ శాఖా సమావేశం సోమవారం చైతన్య నగర్ లో జరిగింది. సమావేశానికి సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె.స్టాలిన్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రజల సంపదని, ఈ సంపదను అమ్మే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో ఏర్పాటైన ఉక్కు కర్మాగారాన్ని నరేంద్ర మోదీ కార్పొరేట్లకు కట్టబెడితే సీపీఐ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. సీపీఐ బలోపేతానికి కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జి.ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ గాజువాక నియోజక వర్గం కార్యదర్శి కసిరెడ్డి సత్య నారాయణ, చిన గంట్యాడ శాఖా కార్యదర్శి అప్పారి విష్ణుమూర్తి, నాయకులు జి.ఆనంద్, ఏ.దానయ్య, మహిళా నేతలు కెవి కుమారి, పద్మ, అప్పారి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర - చోడవరం: విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అని, స్టీల్ ప్లాంట్‌ను అమ్మేది ఎవరని, కొనేది ఎవడు అని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఐ, ఏఐటీయూసీలు తలపెట్టిన కార్మిక మహా గర్జనకు మద్దతుగా అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో సోమవారం చోడవరం తహశీల్దారు కార్యాలయం వద్ద అనుబంధ ప్రజా సంఘాలతో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో బాలేపల్లి మాట్లాడారు. విశాఖ స్టీల్ విషయంలో ఇప్పటికైనా ప్రధానమంత్రి తన యొక్క ఆలోచన మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు కోన లక్ష్మణ, ఏపీ చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకట రమణ (కాసు బాబు), సీపీఐ మండల కార్యదర్శులు సీతా బెన్నం నాయుడు, వేమాల కన్నబాబు, నేమాల హరి, రాజాన. దొరబాబు, ఎం.మన్మధరావు, జి.గురు బాబు, వై.ఎన్. భద్రం, గోవాడ కనకమహాలక్ష్మి, బొబ్బిలి మణి, విస్సరుపు నాగూరు, నేమాల నరసింగరావు, జి.ఫణీంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌పై సమగ్ర చట్టం చేయాలి

విశాలాంధ్ర - విశాఖ: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ని మరో పదేళ్ళు పొడిగించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ విజయోత్సవం జరుపుకుంటున్నామని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం ఎల్ ఐ సి జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాలతో కలిసి విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జన చైతన్య నాయకులు ఉద్యమ గీతాలు ఆలపించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలులో అనేక లోపాలున్నాయని, దీనిపై సమగ్రమైన చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు కళ్యాణ్ రావు, కుల వివక్ష పోరాట సమితి అధ్యక్షులు చిరంజీవి, దళిత సంఘాల జేఏసీ పతవాడ రాంబాబు, జన చైతన్య అప్పారావు, రాజా నగమని, కోటేశ్వరరావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అనకాపల్లి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలు అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా 40 కేజీలు కేకును అధ్యక్ష కార్యదర్శిలు కట్ చేసి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, ప్రధాన కార్యదర్శి సంకుల రమణమ్మకు తినిపించి అనంతరం పంచిపెట్టారు. ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ ఈశ్వరరావు, బొడ్డేడ నూకరాజు, కర్రీ కళ్యాణ్, షేక్ ఖాదర్, మద్దాల వర, కర్రీ ప్రసాదు, పిలా శ్యామ్, పెంటకోట శివరాం, బుద్ధ ఈశ్వరరావు, వానపల్లి కోటేశ్వరరావు, కోరుకొండ అప్పారావు, కాండ్రేగుల రాము, దానబోయిన గంగాధర్, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, సూరిశెట్టి నూక అప్పారావు, బుద్ధ లక్ష్మి అప్పారావు, రేఖ రమణమూర్తి, పార్లమెంట్ కమిటీ సభ్యులు నూరే సతీష్, మల్ల గణేష్, అండిబోయిన శేషు, విల్లూరి రమణబాబు, కర్రి మల్లేశ్వరరావు, పో లిమేర నాయుడు, షేక్ ఖాదర్, గుర్రాల వాసు, డివివి అప్పారావు, గుడాల సత్యనారాయణ, పూడి త్రినాధరావు, ఆకుల నానాజీ, మల్ల శివన్నారాయణ, పెంటకోట వరప్రసాద్, చదరం శివ అప్పారావు, తిప్పన అప్పారావు, పెతకంశెట్టి వెంకటరావు, ఈ ఎండకుర్తి అప్పలరాజు, బీశెట్టి హేమ కోడ నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: మండలంలో నాగులాపల్లి గ్రామంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు నారా లోకేష్ రాబోయే రోజుల్లో ఎంతో మంది యువతకు మార్గదర్శకులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ళ రాజేష్, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు ఆడారి జనార్ధన్, మండల ఐటీడీపీ అధ్యక్షుడు శరగడం యోగి నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఉల్లింగల సంతోష్ పాల్గొన్నారు.

ట్రేడర్లు పసుపును కొనుగోలు చేయండి

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: ఏజెన్సీలో ఉత్పత్తి చేస్తున్న పసుపు పంటను ట్రేడర్లు నేరుగా గిరిజన రైతుల నుండి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉద్యానవన శాఖ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, పసుపు ట్రేడర్లతో సోమవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. పసుపు కొనుగోలులో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా గిరిజన రైతుల నుండి పసుపు కొనుగోలు చేస్తే రైతులకు మంచి ధర అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. మధ్యవర్తుల వలన గిరిజన రైతులు నష్టపోతున్నారని మధ్యవర్తులకు విక్రయించకుండా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకలు శ్రీనివాస్, మార్కెటింగ్ సహాయ సంచాలకులు రాకేష్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణం లోని 137/1 సర్వే నెంబరులోని సుమారు 79సెంట్ల భూమిలో చొరబడి ఎవరూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని తహ శీల్దార్ జయప్రకాష్, ఎస్ఐ రమేష్‌లు సూచిం చారు. ఈ భూమిని గతంలోనే పెదిరెడ్డి నారా యణమ్మ, గొర్రెల వెంకటలక్ష్మి వద్ద దాసరి వెంకట ఆది సత్య సూర్య నాగమణి, దాసరి వీర రాఘవ కుమారి, దాసరి కామేశ్వరి, దాసరి వాసవి అనే నలుగురు కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్లు పొందిన ట్లుగా రికా ర్డులు ఉన్నట్లు కొనుగోలుదారులు అధికారు లకు వివరించారు. అయితే భూమి అంతా ప్రభుత్వ భూమి అని కొంతమంది ఆక్రమిం చుకొని నిర్మాణాలు చేస్తున్నారని పట్ట ణానికి చెందిన కొంతమంది దళిత నాయ కులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే ఈ భూమి ఆన్‌లైన్‌లో మాత్రం ఈనాం భూము లుగా ఉన్నట్లు చెబుతున్నారు. భూమిని 22ఎ నుండి మినాహాయింపు పొం దామని దాసరి కుటుంబీకులు చెప్పుకొచ్చారు. దీంతో ఇరు వర్గాలతో చర్చలు జరిపారు. కోర్టులో కేసు ఉన్నందున, లీగల్ అభిప్రా యం తీసుకు నేంత వరకు ఎవరూ భూమిలోకి వెళ్ళొందని తహశీల్దార్ జయప్రకాష్, ఎస్సై రమేష్‌లు సూచించారు.

సూపర్ స్పెషాలిటీ ముసుగులో ప్రైవేటుకు ధారాదత్తం

విశాలాంధ్ర - విశాఖ : విశాఖలోని సాలిగ్రామ పురంలో ఉన్న పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా అభివృద్ధి చేయడానికి పిపిపి ముసుగులో ప్రైవేటు పరం చేయడానికి పోర్టు బోర్డు సమావేశంలో నిర్ణయించడం దుర్మార్గమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు ఖండించారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రితో పాటు ప్రక్కనున్న మరో నాలుగు ఎకరాల ఖాళీ స్థలాన్ని సైతం ప్రైవేటువారికి కట్టబెట్టాలన్న నిర్ణయం వెనుక ప్రజల ఆస్తులను ధారాదత్తం చేయడమేనని అన్నారు. ఈ నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే విరమించుకోవాలని సీపీఐ విశాఖ జిల్లా సమితి తరపున డిమాండ్ చేశారు. ఇదే ఆసుపత్రిని సూపర్ స్పెషలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలన్నది ఉద్యోగులు, పెన్షనర్లు చాలా కాలం నుండి డిమాండ్ చేస్తున్న విషయం వాస్తవమైనప్పటికీ దీని నిర్వహణ, ఆదనపు సౌకర్యాలు కల్పించాల్సిన పోర్టు యాజమాన్యం పిపిపి ముసుగులో మొత్తం ప్రజా సొమ్మును దోచి పెట్టాలన్న నిర్ణయానికి రావడం ఏమిటని ప్రశ్నించారు. పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పటల్, జాతీయ రహదారి ప్రక్కనే అత్యంత కీలక ప్రదేశంలో ఉందన్నారు. దీనికి ఆనుకుని ఉన్న పోర్టు భూములు అత్యంత విలువైనవన్నారు. ఈ భూములను, ఆసుపత్రిని పిపిపి పేరుతో ప్రైవేటుకిస్తే ఉద్యోగులకు లాభమని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

ఎస్ఈబీలో వాహనాల వేలంపాట

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలి ఎస్ఈబిలో నాటు సారాయి, అక్రమ మద్యం కేసులలో పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాలకు ఈనెల 27వ తేదీన వేలంపాట వేయనున్నట్లు స్టేషన్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ జె.జనార్దన్ రావు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు రూ.3,000/-లు డిపా జిట్ కట్టవలసి ఉంటుందని తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

సమగ్ర భూ సర్వే పనులు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో ఆనందపురం, ఎల్.వి పాలెం రెవిన్యూ పరిధిలో సమగ్ర భూ సర్వే డ్రోన్ ఫ్లయింగ్ పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక హై స్కూల్ దగ్గర డ్రోన్ ఫ్లయింగ్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో ఈ ఫ్లయింగ్ పనులు పూర్తికాగానే సర్వేయర్లతో ఫీల్డ్‌కి వెళ్లి సర్వే చేస్తారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ జగనన్న భూ రీసర్వే వలన సర్వే చేయించుకోలేని పేదలందరికీ ఇది ఒక చక్కని అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చందక లక్ష్మి, లొడగల రమణ, ఎంపీటీసీ రౌతు వెంకట్రావు, షినగం చిన్న రామారావు, పాండ్రంకి అప్పారావు, వైస్ సర్పంచ్ కంచు బోయిన శ్రీను, మెంబర్ పైడ్రాజు, దొంతల వెంకటనారాయణ, శంకర్రావు, వీఆర్ఓ అప్పల రెడ్డి, సెక్రటరీ శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

కొర్రలో గడప గడపకు...

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండలంలోని కొర్ర పంచాయతీ పరిధిలోని కొర్రా, గొందివలస, భల్యవలస గ్రామాల్లోని సోమవారం ఆ పంచాయతీ సర్పంచ్ ఎంపీటీసీ లకే అర్జున్, ఎంపీటీసీ జి.విజయ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ హాజరై ప్రభుత్వం పంపిణీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గిరిజనులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పిటిసి సభ్యురాలు చటారి జానకమ్మ, మండల వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, మండల వైసీపీ అధ్యక్షులు శెట్టి గోపాల్, మాజీ జడ్పిటిసి సభ్యుడు శ్రీరాములు, చిరంజీవి, గుంటసీమ సర్పంచ్ నాగేశ్వరరావు, పోతంగి గ్రామ పంచాయితీ సర్పంచ్ వెంకటరావు, వైసీపీ సీనియర్ నాయకులు సింహాచలం, కృష్ణారావు చిరంజీవి పాల్గొన్నారు.

యువకవి ఉగ్గిన శ్రీను మృతి

విశాలాంధ్ర - రావికమతం: మండలం కేంద్రం రావికమతం గ్రామానికి చెందిన యువ కవి ఉగ్గిన శ్రీను అనారోగ్య సమస్యతో తుది శ్వాస విడిచారు. శ్రీను తన రచనల ద్వారా ప్రకాశం జిల్లా రచయితల సంఘం తరపున తెలుగు ప్రాభవ పురస్కారం, శ్రీశ్రీ కళావేదిక పురస్కారం తన రచనలకుగాను పున్నమి, ఉస్మానియా తెలుగు రచయితల సంఘం తరపున ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈయనకు మిత్రుల పరివారం, బ్రహ్మకుమారీస్ ఆద్యాత్మిక సత్సంఘ పరివారం, కవిమిత్ర పరివారం విచ్చేసి నివాళులు అర్పించారు. విశాఖజిల్లా శ్రీశ్రీ కళావేదిక గౌరవాధ్యక్షులు సత్తివాడ శ్రీకాంత్, అధ్యక్షులు సూర్యనారాయణరాజు, తెలంగాణా రాష్ట్రంకి చెందిన కోదాడ రచయితల సంఘం కార్యదర్శి తుమ్మారాజా, ఆసిఫాబాద్ కవుల సంఘ గౌరవాధ్యక్షులు గుర్రాల వెంకటేశ్వర్లు, గ్రామ కవి ఊకా రమేష్ శ్రీనుకి సంతాపాన్ని తెలిపారు.

మార్గ మధ్యలో శిశువుకు జన్మనిచ్చిన గర్భిణి

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రసవ వేదన అధికమై మార్గ మధ్యలో శిశువుకు జన్మనిచ్చింది ఓ గిరి గర్భిణీ. జీకే వీధి మండలం దామనా పల్లి పంచాయతీ గొడుగు మామిడి గ్రామా నికి చెందిన సిందేరి బేబీ (28)కి నెలలు నిండడంతో 108 వాహన సిబ్బంది ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో శిశువుకు జన్మనిచ్చిందని 108 అంబులెన్స్ పైలట్ దావీద్ తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - పద్మనాభం: భారతీయ జనతా పార్టీ కన్వీనర్ రూపాకుల రవికుమార్, ఆంధ్ర ప్రదేశ్ వైద్య విభాగం భారతీయ జనతా పార్టీ శ్రీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో పద్మనాభ మండలం ఇసుకల పాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పాలూరు కృష్ణారావు, మహంతి అప్పల రమణ, యువ మోర్చా మండల అధ్యక్షుడు హంస మహేష్, పాఠశాల సిబ్బంది పి.విద్యా మోహన్, బి.మహేశ్వరరావు, కృష్ణ మ్మ, సంతోషి, పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ బి.రత్నాలు, హంస లక్ష్మి, హంస బంగారు నాయుడు పాల్గొన్నారు.

మైనింగ్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండలంలోని అవురువాడ పంచాయతీ శివారు గొర్రిగెడ్డ సర్వే నెం. 1/1లో ఈనెల 16న కలర్ గ్రానైట్ అనుమతులు కోసం కాలుష్య నియంత్రణ మండలి జరిపిన ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు డి.వెంకన్న, గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.భవాని డిమాండ్ చేసారు. సోమవారం సీతలభంద, తుమ్మవానిపాలెం, గొర్రిగెడ్డ గ్రామాల్లో పర్యటించి గ్రానైట్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. గ్రామాల్లో ముందుగా దండోరా వేయకుండా కొంతమంది దళారీలతో పబ్లిక్ హీరింగ్ జరిపారని తెలిపారు. ఇప్పటికే సీతలభంద ,తుమ్మవానిపాలెం గ్రామాల నెత్తిన గ్రానైట్ తవ్వకాలు చేపాడుతున్నారని దీనివలన సీతలభంద చుట్టూ ఉన్న ఊటగెడ్డలు పూర్తిగా నాశనమయ్యాయని తెలిపారు. వెంటనే చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

షార్ట్‌పుట్ విభాగంలో అనురాధకు ద్వితీయస్థానం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: శ్రీకాకుళం జిల్లాలో ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన ఎస్ జిఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్, రాష్ట్ర సెలక్షన్ కమిటీ అండర్ 17 షార్ట్ పుట్ విభాగంలో స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల 1 పదో తరగతి విద్యార్థిని లకే అనురాధ ద్వితీయ బహుమతి సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మి అన్నారు. సోమవారం అభినందన సభ ఏర్పాటు చేసి ఆమెను అభినందించారు. అలాగే రాబోయే నేషనల్ మీట్‌లో కూడా సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి కె.నరసిం హ మూర్తి, హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి కె.ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు జగన్నాథం, పావని, సుమలత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాయకరా వుపే టలో తెలుగుదేశం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. రెండు తలలతో పుట్టిన కేరళకు చెందిన శిశువు ఆపరేషన్ నిమిత్తం నాయకులు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టబోయే యువగళం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షుడు చింతలపు ప్రదీప్, యాళ్ల వరహాలబాబు, బొంది కాశీవిశ్వనాద్, నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు మల్లపురెడ్డి రమాకుమారి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెదిరెడ్డి నాగవెంకటరమణ, పల్లా విలియంకేరి, లెక్కల గోవిందనాయుడు, కట్టా శ్రీను, జూరెడ్డి ప్రసాద్, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, మలిపెద్ది వెంకటరమణ, బోడపాటి శ్రీను, కుందూరు కుమార్, ఎం.దుర్గా ప్రసాద్, ఏడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: గత టిడిపి ప్రభుత్వ హయాంలో అనేక కంపెనీలు తీసుకొచ్చి, వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించిన నారా లోకేశ్ యువతరం అభివృద్ధికి వారధిలాంటివారని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు సబ్బవరపు రాజు తదితరులు కొనియాడారు. పెందుర్తి టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. తెలుగు యువత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో టిడిపి నాయకులు కేకు కత్తిరించి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో జివిఎంసి 94 వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కరక దేముడు, రెడ్డి నారాయణరావు, అవగడ్డ అప్పలనాయుడు, పీలా జితేంద్ర, వేగి పరమేశ్వరరావు, శరగడం బుజ్జి పాల్గొన్నారు.

పరవాడ: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను పరవాడ సంతబయలు వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణుల సమక్షంలో బర్తడే కే కట్ చేసారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాల బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాథరావు,79వ వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు,తెదేపా రాష్ట్ర బిసి సెల్ అట్టా సన్యాసి అప్పారావు, గొర్లి కనకారావు, రొంగలి గోపాల కృష్ణ , వర్రి పరదేశి నాయుడు, బొండా సన్ని దేముడు, ఇంధల కొండలరావు, నూకరత్నం, మేడిశెట్టి బాలాజీ, బొండా తాతారావు, గోవింద్, బండారు సత్యారాయణ, పైలా బుజ్జి, పైలా కృష్ణ, వర్రి చంద్రశేఖర్, గండి మహేష్, చుక్క వెంకటరావు, అభి నాయుడు, పోతల గోపి, ఈశ్వరరావు, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యస్. రాయవరం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకటరాజు, తమ్మపాల నాగేశ్వరరావు, కందుల వేంకటేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, అల్లు నరసింహమూర్తి, కురందాసు శ్రీనివాస్, జి. సత్తిబాబు, కోన అప్పల రాజు,కర్రి చందు, మాజీ ఎంపిటిసి వరహాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ కార్యకర్తలు కాచవరం గ్రామంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కోతులగుట్టలోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, తోటకూర వీర్రాజు, కృష్ణా, జిల్లా రాంప్రసాద్, గుర్రం ప్రసాద్, ఏసు ప్రవీణ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు ఆధ్వర్యంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తిరుమలరావు కేకు కట్ చేసి మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీను భాస్కరరావు పీవీ సూర్యరావు సుంకర బాబ్జి లకు తినిపించి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బోడపాలెం సత్తిబాబు, మండల బిసి సెల్ అధ్యక్షులు నంబారు రాంబాబు, మేకల గోవిందు, యలమంచిలి సూర్యప్రకాష్ , హరిబాబు, కోటి, భీముని మాణిక్యాలరావు, సిద్దాబత్తుల రాజారావు, లోవరాజు పాల్గొన్నారు.

దేవరాపల్లి: వైసిపి ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఆగదని మాడుగుల టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు,ఇన్చార్జ్ పివిజి కుమార్ తెలిపారు.మండల కేంద్రంలో సోమవారం లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు పి.పాత్రునాయుడు, పి.సత్యవతి,చల్లా నానాజీ,దొగ్గ దేముడు బాబు,కొమర బాబురావు, గర్రెడ్డి కొండలరావు,కె.నాగేశ్వరరావు, స్థానిక నాయకులు జి.అర్జున రావు,జి.దేవుళ్ళు,బి.అప్పలనాయుడు, జి.శంకర్రావు పాల్గొన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు ప్రకాష్ నగర్ ఏడుగుళ్ల కోడలి వద్దగల శ్రీ కుంచమాంబ 'శ్రీ దుర్గమాంబ ' శ్రీ ముచ్చుమాంబ దేవతలను పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పివి గణబాబు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్కాపురం గ్రామ కమిటీ సభ్యులు ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కమిటీ తరఫున సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బోగవిల్లి నాగభూషణం, అధ్యక్షులు సత్యాల మహేష్ , కార్య నిర్వహణ అధ్యక్షులు ముప్పిడి గిరి, ఉరుకుటి బాబురావు, ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శులు వట్నాల దేవుడు, నీలాతి రాజు, కర్రి దుర్గారావు, పట్నాల పెంటారావు, భోగవిల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జెన్‌కో నూతన చీఫ్ ఇంజనీర్‌గా శ్రీధర్

విశాలాంధ్ర - చింతూరు: ఎపిజెన్కో సీలేరు కాంప్లెక్స్ కు ఛీఫ్ ఇంజనీర్‌గా సోమవారం బొడ్డు శ్రీధర్ తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎపిజెన్కో విద్యుత్ సౌధలో ఛీఫ్ జనరల్ మేనేజర్ ఎడియంగా పనిచేసి బదిలీపై సీలేరు కాంప్లెక్సు కు ఛీఫ్ ఇంజనీర్‌గా వచ్చారు. సి ఇ కు యస్.ఇ. వెంకటేశ్వరరావు, డి.ఇ.బాలకృష్ణ, సివిల్. ఇ.ఇ.బాబూరావు, ఎయస్ నాగేశ్వరరావు, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ వీరవెల్లి ప్రసాద్ మరియు జెన్కో ఇంజనీర్లు, ఉద్యోగస్తులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

విశాలాంధ్ర - చింతూరు: డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు తప్పవని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్వేత సాయి హెచ్చరించారు. జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా చింతూరులోని లారీ యూనియన్ ఆఫీసు ఆవరణలో క్యాబ్, ఆటో, లారీ, మ్యాజిక్, ట్రాక్టర్, డ్రైవర్లతో రహదారి భద్రతల గురించి అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. సకాలంలో వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టాటా మ్యాజిక్, లారీ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కేవీ-1లో పెయింటింగ్ పోటీలు

విశాలాంధ్ర - మల్కాపురం: స్థానిక మల్కాపురం నౌసనబాద్ కేంద్రీయ విద్యాలయ పాఠశాల 1 లో పెయింటింగ్ పోటీని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మొత్తం 46 మంది విద్యార్థులు పాల్గొనగగా 5 చిత్రాలను ఎంపిక చేశారు.ఈ పోటీలు ప్రిన్సిపాల్ ఎస్ కె దాస్ ఆర్ట్ టీచర్ బి.సుసేంద్రరావు పర్యవేక్షణలో జరిగాయి. వరుదకు ఒకటో బహుమతి, పుష్పికా సమంతకు ద్వితీయ, ప్రియాంకకు తృతీయ, హేమశ్రీకి 4వ బహుమతి, సుమితకు 5వ బహుమతి లభించాయి.

పట్టుబడ్డ వాహనాలకు 25న వేలం

విశాలాంధ్ర - భీమిలి: భీమునిపట్నం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోస్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన 2 ద్విచక్రవాహనాలకు ఈనెల 25వ తేదీన వేలం వేయనున్నట్టు సీఐ రామకృష్ణ తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనేవారు ముందుగా దరావతు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

పాట ఖరారు రూ.32 వేలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని అంబేద్కర్ పార్కులో మామిడి చెట్ల ఫలసాయంకు సంబంధించి నిర్వహించిన వేలంపాటలో విచిత్రం చోటు చేసుకుంది. 12 మామిడి చెట్లకు నిర్వహించిన వేలంపాటలో మొత్తం 38మంది పాటదారులు పాల్గొన్నారు. అయితే వేలం మాత్రం కేవలం రూ.32వేలకు మాత్రమే ఎవిఎస్‌డబ్ల్యుఓ పివిఎస్ఎస్ విజయలక్ష్మి ఖరారు చేశారు. గత ఏడాది రూ.30వేలకు పాట ఖరారు చేశారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: స్థానిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో చిరుధాన్యాలు సాగు చేసే విధానం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై మండలంలోని గిరి రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించి సాగు చేసే విధానంపై శిక్షణ కల్పించారు. అనంతరం అగ్రికల్చర్ ఏడి వి శ్రీధర్ రావు, చింతపల్లి ఉద్యానవన శాఖ నుంచి శాస్త్రవేత్త వి జోగారావు రైతులకు పలు సలహా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారిని సిహెచ్ నీలవేణి, ఆర్ బి కే సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

జనసేన ఆర్థికసాయం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని అడవి అగ్రహారం గ్రామంలో ఇటీవల మరణించిన జనసైనికుడు దారబోయిన రాము కుటుంబ సభ్యులను నియోజకవర్గం జనసేన నాయకులు పరామర్శించి జనసేనపార్టీ ఇంచార్జ్ పి వి ఎస్ యన్ రాజు చేతులమీదుగా 45వేల రూపాయలు అందజేశారు. ఈకార్యక్రమంలో జనసేననాయకులు గండి దుర్గప్రసాద్, ఎం ఈశ్వర్, జీవి మూర్తి, గుమ్మడి సంతోష్, మజ్జి కృష్ణ, గట్టా రామారావు, కాళ్ల హరిబాల, కోన శ్రీను, రాజారెడ్డి అంజి మురికిటి అప్పారావు, అర్జునరావు రాము, కొండలరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాతృమూర్తుల కోసం స్లర్ప్ యెస్ మామ్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మాతృమూర్తులను మరింత శక్తిమంతం చేసేందుకు, అలాగే తమ బిడ్డలకు తినిపించే ఆనందాన్ని మళ్లీ పొందేందుకు యస్ మామ్స్ పేరుతో డిజిటల్ కమ్యూనిటీని స్లర్ప్ ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రముఖ నటి అనుష్క శర్మ ఆధ్వర్యంలో ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మ తృణధాన్యాల ప్రాముఖ్యతను పిల్లలను ఆరోగ్యకరమైన, సంతోషకరమైన భవిష్యత్తు కోసం ఏర్పాటు చేయడంలో తృణధాన్యాల పాత్రను నొక్కిచెప్పారు. భారతదేశంలోని మాతృ మూర్తులంతా ఒకరితో ఒకరు కనెక్ట్ అయ్యేందుకు తృణధాన్యాల గొప్పదనంపై అందరికి అవగాహన కలిగేందుకు దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ కమ్యూనిటీ అయినటువంటి "యస్ మామ్స్"ని ఆవిష్కరించిందన్నారు.

యువత గళంపై జగన్ సర్కారుకు వణుకు

టీడీపీ మహిళా అధ్యక్షురాలు అనిత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు విశాఖ జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో టిడిపి రాష్ట్ర పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ మూడున్నరేళ్లలో అన్ని వర్గాల వారు దగా పట్టారని, యువత,రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు అందరూ మోసపోయారన్నారు. బాధితులందరి కోసం లోకేష్ పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారని, పాదయాత్రకు సంపూర్ణ మద్దతు వస్తోందన్నారు. యువగళం పేరు బైటకు వచ్చిన నాటి నుంచి వైసిపి నేతలు ఉలిక్కి పడుతున్నారన్నారు. కేవలం తిట్టడానికే పరిమితమైన మంత్రులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, రెండు నెలలక్రితమే డిజిపికి యువగళం పాదయాత్ర పై ఇంటిమేషన్ ఇచ్చామన్నారు. విదేశాల్లో ఆరు అంకెల జీతం తీసుకునే ఉద్యోగం ఇచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. 5 వేల రూపాయలు జీతం ఇచ్చిన ఉద్యోగం కూడా ఒక ఉద్యోగమేనా అన్నారు. ఏ పరిశ్రమ తీసుకువచ్చారని ఉద్యోగాలిచ్చామని చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు.

ఎన్ఎడిబి నిర్వాసితులకు కాంగ్రెస్ మద్దతు

విశాలాంధ్ర-రాంబిల్లి: న్యాయపరమైన తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ నేవి నిర్వాసిత 8 గ్రామాల ప్రజల చేస్తున్న ధర్నా 85వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాకేష్ రెడ్డి నేవి గేటు వద్ద ధర్నా చేస్తున్న నిర్వాసితులను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి 85 రోజులుగా ఉపాదిని మానుకుని,గేట్లు మూసివేస్తే మీరు ఎలా బ్రతుకుతారని, 8 గ్రామాల ప్రజలు రోడ్లు మీదకు వచ్చి ఇన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నా నేవీ అధికారులు గాని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గానీ పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా నిర్వాసితుల సమస్యలును తెలియ పరిచేందుకు జె ఎ సి నాయకత్వాన్ని తీసుకుని వెళ్ళి రాహుల్ గాంధీ ద్వారా,ఎంపీల ద్వారా 8 గ్రామాల నేవీనిర్వాసితులు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మీ పోరాటానికి మా పార్టీ మద్దతు సంపూర్ణంగా వుంటుందని తెలిపి 25వేల రూపా యల చెక్కును జె ఎ సి నాయకలుకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కుంద్రపు అప్పారావు, నియోజకవర్గ కో ఆర్డినేషన్ మెంబర్ టి.అనంతరావు,జిల్లా యూత్ లీడర్ సి.హెచ్.సుభద్రరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోవిరి అప్పలరాజు, సిపిఎం నాయకులు, జి.దేముడు నాయుడు పాల్గొని మాట్లాడారు. 8 గ్రామాల ప్రజలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. జెఎసి నాయకులు, నేవీ నిర్వాసిత ప్రజులు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధి పనుల కోసం మూర్తి యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ జనసేన 22 వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కజీవీఎంసీ ప్రధాన కార్యాలయం పోర్టుకో వద్ద ఆమరణ నిరాహార దీక్ష దిగారు. దీంతో మూడవ పట్టణ పోలీసులు మూర్తి యాదవ్ ను బలవంతంగా స్టేషన్ కు తరలించారు. దీంతో కొంతసేపు ప్రధాన కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తన వార్డు లో అభివృద్ధి పనులు చెయ్యకుండా వివక్షకు పూనుకున్నారని, వెంటనే వార్డ్ లో అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. నా వార్డ్ ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లు వేసి కార్పొరేటర్ ని చేశారని, నా పై కక్షను నాకు ఓట్లు వేసిన నాప్రజల పై తిర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఈ రెండేళ్లలో కనీసం ఒక్క రోడ్డు నా వార్డ్ లో వెయ్యలేదన్నారు. ఒక్క గుంత పూడ్చలేదని, పితాపురం కాలనీ లో ఏర్పాటు చేయాల్సిన యుపిహెచ్ సి సెంటర్ ని మారక వలస తరలించారన్నారు. పలువురు జెనసేన నేతలు 3వ పట్టణ పోలీసు స్టేషన్ కు వెళ్లి పరామర్శించారు.

తమ భూములను ఇప్పించరూ....

విశాలాంధ్ర - రావికమతం: చరణ్ గ్రూపు ఆక్రమణలో ఉన్న తమ భూములను తమకు దక్కేల చేయాలంటూ బాదనపాడు గ్రామానికి చెందిన పిల్లా అచ్చారావు కుటుంబ సభ్యులు వృద్ధులు మంచం పైనున్న పేషెంట్స్‌తో సహా చేపట్టిన నిరసన దీక్షలు సోమవారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. సర్వే నెంబరు 40 లో 106 ఎకరాల భూములను కొను గోలు చేసిన చరణ్ గ్రూపు సభ్యులు 86 ఎకరాల భూమిని ఆక్రమించడంతోపాటు తమ తండ్రి పేరుతో ఉన్న సుమారు 10 ఎకరాల భూమిని ఆక్రమించారని తాము అడిగితే కొనుగోలు చేస్తామని ఇన్నాళ్లు నమ్మించి ఇప్పుడు కంచి వేసేస్తున్నారని ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవ డం లేదని వాపోయారు. ఆక్షణమే తమ భూములను అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పారావు కుమారులు నూకరాజు, సూర్య ప్రకాష్ తో పాటు కుమార్తెలు వేసం వరలక్ష్మి 78, కాగా రత్నం 74, కాసామని 65, శ్రీను పాల్గొన్నారు.

రెవెన్యూ, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల సందర్శన: నిరసన దీక్ష శిబిరాన్ని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిన్నబ్బాయి సోమవారం సందర్శించి చలిలో అనారోగ్యంతో దీక్ష విరమించాలని ప్రాణాలకు ప్రమాదం ఉంటుందని ఇంటికి చేరాలని సూచించారు.

గ్రీవెన్స్ సెల్ దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి వచ్చే అర్జీ దారులు ఇచ్చే ఫిర్యాదులు కు సంబంధిత అధికారులుకు పంపడం జరుగుతుందని తద్వారా సమస్యలు పరిష్కారానికి కృషి చేయటం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గోనోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, రంపచోడవరం ఐటీడీఏ ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. డేవిడ్ రాజ్, ఎండి యూసఫ్, నాగేశ్వరరావు, ఏపిడి వెలుగు. ఎ. శ్రీనివాసరావు. డిఎల్ డి ఓ కె. కోటేశ్వరరావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ కల్పన, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం రాచపల్లి జంక్షన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. నర్సీపట్నం నుంచి ద్విచక్ర వాహనంపై కళాశాల హాస్టల్‌కు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో లంకె తరుణ్‌బాబు అనే విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే సింగిరెడ్డి దినేష్, రావాడ లోకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడు తరుణ్‌బాబు అమలాపురం జిల్లా రాజోలు మండలం పొదలాడ గ్రామానికి చెందిన వాడని, అలాగే దినేష్ విజయనగరం జిల్లాకు చెందిన వారని, అలాగే రావాడ లోకేష్ శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారని ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని, తీవ్రంగా గాయపడ్డ దినేష్, లోకేష్‌లు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల కించాయి పుట్టు పంచాయతీ రాములు గ్రామానికి చెందిన మైనర్ బాలిక మఠం లక్ష్మి (15) దారేల పంచాయతీ గన్నెద గ్రామానికి చెందిన కొర్ర,శంకర్ (25)లకు బాల్య వివాహం జరుగుతుండగా స్థానిక ఐసిడిఎస్ పీఓ ఎస్,రాజేశ్వరి తన సిబ్బందితో వెళ్లి బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. రాములు గ్రామానికి చెందిన మైనర్ బాలిక లక్ష్మిని గన్నేడ గ్రామానికి చెందిన శంకర్‌ల ఇరు కుటుంబ సభ్యులు ఇష్ట ప్రకారముగానే వివాహానికి సిద్ధపడ్డారని, తమకు అందిన సమాచారం మేరకు బాల వివాహం జరుగుతున్నట్లు తెలుసుకొని కౌన్సెలింగ్ చేసి అడ్డుకున్నామని సీడీపీఓ రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర - ఆనందపురం: జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లవలస మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ లో ఉన్న చిన్నారులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ సభ్యులు ప్రెసిడెంట్ కుప్ప రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, సెక్రటరీ ముడసల కార్తీక్, ట్రెజరీ కుప్ప రామలక్ష్మి, రాము, శ్రీను, గణేష్, అప్పారావు, లోకేష్ ,రాజు ,నర్సింగ్ రావు, వంశీ, బంగార్రాజు రమణ పాల్గొన్నారు.

సింహాచలం: గ్రేటర్ విశాఖ అడవివరం శాఖా గ్రంథాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోష్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం అడవివరం శాఖా గ్రంథాలయంలో నిర్వహించారు. తొలుత సుభాష్ చంద్రబోష్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం, పాఠకులు నాగరాజు,దివ్య,వనజ, వరలక్ష్మి, మధు, ఏడుకొండలు,సిబ్బంది యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక సిటీ: గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126 జయంతి వేడుకలు నియోజకవర్గం కోఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘణనివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాట శ్రీనివాస్, కొత్తగాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకర్రావు, 66వ వార్డు అధ్యక్షులు ప్రసాద్ శర్మ, ఉక్కునగరం మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, రామస్వామి, రాజశేఖర్, వీర్రాజు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గడ్డి వాము దగ్ధం

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం జిల్లేడుపూడి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో కొరుప్రోలు రమణ అనే రైతుకు చెందిన పొలంలో గడ్డి వాము అగ్నికి ఆహుతైంది. సమాచారం తెలుసుకున్న నర్సీపట్నం ఫైర్ ఆఫీసర్ అప్పలస్వామి ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు 3 లక్షల పైగా ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని ఫైర్ ఆఫీసర్ పేర్కొన్నారు.

ఫిబ్రవరి 11, 12లో వైజాగ్ ఆటో ఫెస్ట్

విశాలాంధ్ర -విశాఖసిటీ: విహాన్ ఎలక్ట్రిక్స్ సమర్పణలో ఫిబ్రవరి 11, 12 తేదీల లో వైజాగ్ ఆటో ఫెస్ట్ ను బీచ్ రోడ్డు లోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా నిర్వహిస్తున్నట్టు ఎఫ్రాయిమ్ ఈవెంట్స్ ప్రతినిధి చెప్పారు. ఈ మేరకు సోమవారం వైజాగ్ ఆటో ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ టూరిజం శాఖ సహకారంతో నిర్వహిస్తున్న వైజాగ్ ఆటో ఫెస్ట్ లో 20 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఫెస్ట్ లో అన్ని కంపెనీల కార్లు, బైక్ లు, స్కూటర్ లు ప్రదర్శిస్తున్నామన్నారు. స్పాన్సర్ షిప్, స్టాల్స్ ఇతర వివరాలకి 7989731243 నెంబరు లో సంప్రదించాల్సిందిగా కోరారు.

ఎమ్మెల్యే, కలెక్టర్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - జికెవీధి: జికెవీధి మండలం పెదవలస సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పెదవలస పంచాయతీలోని పెదలంక, మొండిగెడ్డ పంచాయతీలోని వనబలింగం గ్రామాల్లో పాఠశాలలు మంజూరు చేయాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కి సమస్యలు తెలియజేయడం జరిగింది. దీంతో వెంటనే రెండు పాఠశాలలు కూడా మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరికి జికెవీధి ఎంపిపి బోయిన కుమారి, వైస్ ఎంపిపిలు సప్పగెడ్డ ఆనందరావు, లోతా దేముడు, మండల పార్టీ అధ్యక్షులు బబ్బిలి లక్ష్మణ్, పెదవలస సర్పంచ్ కృష్ణవంశీలు ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయాలి

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని దుడ్డుపాలెం గ్రామంలోని సర్వేనెంబర్-205 లోని డి-పట్టా భూములు సాగు చేస్తున్న రైతుల మోటార్ల కు అదనపు ట్రాన్సుర్మర్ మంజూరు చేయాలని కోరుతూ, సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో రైతుల సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ.పి.రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కేవలం ఒకే ట్రాన్సుర్మర్‌పై 21 విద్యుత్ కనెక్షన్లు ఆధారపడి ఉన్నాయన్నారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పైలా రమేష్, గ్రామ రైతులు గుమ్మడి పైడిరాజు, పైలా గంగరాజు, నారిపిన్ని యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వరకు పడిగాపులు - అందని రేషన్ బియ్యం



విశాలాంధ్ర - వి.మాడుగుల: రేషన్ బండి ఊరికి వచ్చినా బియ్యం చేతికి అందకుండా పోయిందని మాడుగుల మండలం తాటిపర్తి శివారు గిరిజన గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామానికి మధ్యాహ్నం వచ్చిన రేషన్ వాహనం ద్వారా రాత్రి వరకు కాశీపురం, బిల్లలపాలెం, గరికబంద, లక్ష్మీపురం గ్రామాల లబ్ధిదారులకు బియ్యం అందజేసారు. తాటిపర్తిలో 470 కార్డు లబ్ధిదారులతో పాటు శివారు గ్రామాల్లో మిగిలిన కొంత మందికి బియ్యం పంపిణీ కాలేదు. అప్పటికే రాత్రి 10 గంటలు సమయం కావడంతో ఆన్‌లైన్ నిలిచిపోయిన కారణంగా వేలిముద్రలు పడవని చెప్పి బియ్యం పంపిణీ చేయకుండా వెళ్లిపోయారని కార్డు లబ్ధిదారులు చంటి, మద్దెల వెంకట రమణ, షేక్ దేముడు, మనుసూరి రాజ్యలక్ష్మి, గెమ్మెల రాజులమ్మ ఆవేదన వ్యక్తం చేసారు. రోజు వారీ కూలీ చేసుకునే వీరంతా బియ్యం ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తుంటారు. పండుగకు ముందు పంపిణీ చేయకపోగా, ఆలస్యంగా అయినా బియ్యం అందుతాయని పడిగాపులు కాసిన గిరిజనులకు ప్రయాసే మిగిలింది. తమకు జరిగిన అన్యాయంపై కలెక్టరేట్ జరిగే స్పందనలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.